

# చలపతి

తాటవర్తి

"ఏ(వోయ్ చలపతీ! కొంచెం ఇటొస్తావా?" అని అడిగాడు గుమస్తా కాంతారావు.

"ఏం కావాలో సెప్పండి!" టైపిస్టు వీ(రాజుతో బాతాఖానీ కొడుతున్న చలపతి అక్కడ్నించి అంగుళమయినా ఇటు కదల కుండా అడిగాడు.

"ఏంలేదు! కొంచెం ఈ ఫైలు 'ఇ' సెక్షనులో సూపరిండెంట్ గారికిచ్చి వస్తావా?"

"ఇద్దాంలెండి! అక్కడుంచండి.."

"మరి అర్జంటోయ్! మేనేజరుగారు ఇందాకనే అడిగారు కూడాను." (బతిమాలుతున్నట్టే ధ్వనించాడు కాంతారావు.

"నాకిప్పుడు తీరిగ్గా లేదండీ!" అని కాంతారావు వైపోసారి నిర్లక్ష్యంగా చూసి "...ఆ పోఁ య్యొస్తాడుగా — ఆడికివ్వండి. ఇంకా అరిజెంటయితే మీరే ఇచ్చెయ్యండి. నాకు వేరే పనుంది..." అని వీ(రాజువైపో నవ్వు విసిరి ఎటోపోయాడు చలపతి.

కాంతారావు తెల్లమొహం వేసాడు. 'అరి పీడి మొహం ఈడ్చ... అందరి ఎదురుగా ఎంత మాటన్నాడు!' అని లోలోపల గిలగిల లాడాడు. వెంటనే వెళ్ళి హెడ్ గుమాస్తా గార్కి రిపోర్టిద్దామనుకొని కుర్చీలోంచి లేచాడు. అంతలో — రెండు నెల్ల (కితం పెళ్ళాం పురిటి ఖర్చుకని (మారో మార్గం లేక) చలపతి దగ్గర అప్పతీసుకొన్న రెండు వందల విషయం — చటుక్కున గుర్తు వచ్చింది... వెంటనే వెనక్కి కుర్చీలో కూల బడ్డాడు.

ఆ తర్వాత అరగంటకి ఎవరూ చూడ్డం లేదని పించినప్పుడు — తనే ఫైలు పట్టుకు వెళ్ళి 'ఇ' సెక్షనులో ఇచ్చివచ్చాడు — 'వె(ర్రి బాగుల' కాంతారావు.

* * *

"ఏ(వోయ్ — చలపతీ! ఓ చిన్న పని చేసి పెడతావ్?" అని అడిగాడు కేషియరు కేశవ రావు.

"ఏంటేంటండి అంత సిన్నపని! కాపీ గీపీ కావాలంటే నేనిప్పుడందూరంఎల్నేనండి!"


"అబ్బే, నా సొంతపన్లేమీ కావులే! ఆఫీసు పనే!" అన్నాడు నవ్వు తెచ్చి పెట్టుకుంటూ.

"ఉహూఁ! ఇప్పుడు నాకు బొత్తిగా తీరిగ్గా లేదండీ!"

"అదేంటోయ్! ఈ కేష్ బాక్సు, పుస్తకాలు కొంచెం జీపులో పెట్టిపెట్టలేవా? ఈ మా(త్రం దానికి..." పాపం, సాధ్యమయినంత మార్దవంగానే పలికాడు కేశవరావు.

"అదేనండీ నాన్సెప్పేదీను. ఈ పని కూడా నాకే సెప్పాలా? అందూరం బాంకుకి తీసుకెల్లగాలేన్ది కుసింత దూరం మోసుకెల్లలేరేంటి! — ఏటో సెప్తారు..." అంటూ అదేపోత పోయాడు చలపతి!

కేశవరావు వెలవెలబోయాడు. 'అరి పీడి బండబడ — ఇంతమందిలో ఎంత మాటన్నాడు!' అని లోలోపల గిజగిజలాడాడు. వెంటనే హెడ్ గుమాస్తాగార్కి రిపోర్టిచ్చేద్దామని అటు కదలబోయాడు అంతలో నెల(కితం తమ్ముడు కాలేజీ ఫీజుల ఖర్చుల కోసం — తం(డి ఉత్తరం (వ్రాసినప్పుడు



(తనకు తప్పనిసరిమై) చలపతి దగ్గర్నుంచి అప్పు తీసుకొన్న మూడు వందల సంగతి గబుక్కున జ్ఞాపకం వచ్చింది!

తన పరిస్థితి గమనించి తన ముఖంమీదే వివరయినా నవ్వుతారేమో అన్న భయంతో– తలదించుకొని జీపు దగ్గరికి ఆ సామాను తానే మోసుకుపోయాడు 'పూర్ ఫెలో' కేశవరావు.

* * *

"చూడు చలపతీ! ఓకప్పు స్ట్రాంగ్ కాఫీ తెచ్చి పెడలావ్!..." అని నవ్వుతూనే అడిగాడు హెడ్‌గుమస్తా వెంకట్రావు.

"ఇందాకనే సెప్పేసియారా! ఇప్పుడం దూరం ఎవరెల్నగలు? కాళ్ళు పీక్కపోతున్నాయ్! ఆపీసులో రూము రూముకి తిర్గలేక సచ్చిపోతున్నాను!"

"అస్తమానం నేనేదో పనులు చెప్పినట్టు ఇదవుతావేమిటోయ్!... పైగా నేనడగటం కొత్తా–నువ్వుచెయ్యటం కొత్తా?"

"అదే సార నాననేదీసు–సేత్తున్నాకాబట్టే ఇంకా సెప్పకుంటూ పోతున్నారు."

నిర్ఘాంతపోయాడు వెంకట్రావు. 'ఓరి పీసి అసాధ్యం కూల – పైఉద్యోగి అనయినా ఖాతరులేకుండా ఎంతలేసి మాటలంటున్నాడు! వీడికో 'మెమో' ఇచ్చి రోగం కుదర్చాలి–' అని లోలోపల అనుకుంటూ ముందుపైపైన బెదిరిద్దామనుకున్నాడు. అంతలో–నెలరోజుల నాడు కూతురు భర్తతోసహా పండగకని వచ్చినప్పుడు (అత్యవసరమై) చలపతి దగ్గర్నించి అప్పుతీసుకున్న ఐదువందలమాట హఠాత్తుగా సర్తువచ్చింది!

"అగరిగితే తే! లేకపోతేలేదు–అన్నిమాట లెందుకు?" అనిమాత్రం ఎలాగో అన్నాడు.

చలపతి మరోసారి నిర్లక్ష్యంగా చూసి ఇంకెటో పోయాడు. ఈ మాటలు విన్నవాళ్లెవరయినా తనవైపు చూసి నవ్వుకుంటారేమో – అన్న కంగారుతో తలకాయి ఫైళ్ళలో దూర్చాడు 'పాపం' వెంకట్రావు!

* * *

బాధితులు ముగ్గురూ ఎవ్వరిమట్టుకు వాళ్ళు చలపతికి ఎలా బుద్ధి చెప్పాలా అన్న ఆలోచనలతో రోజంతా వేగిపోయారు.


కేశవరావు కాఫీతాగి బుర్రవేడి తగ్గించుకుందామని కేంటీన్‌కివెళ్ళి ఓపక్కగా కూర్చోబోయాడు. అక్కడ ఒక్కడు బిక్కమొహం వేసుక్కూర్చున్న కాంతారావు కనిపించాడు.

ఎవరెవర్ని పలకరించారన్నది అప్రస్తుతం... ఎవరు చలపతి వ్యవహారం ముందు పైకి చెప్పుకున్నారన్నదీ మనకనవసరం. అయితే, ఇంతసేపు సొంత సమస్యగా పరిగణించుకొని ఆలోచిస్తున్న ఇద్దరూ–ఐదు నిమిషాల్లో 'చలపతి పొగరెలా అణచాలి'! అన్న ఉమ్మడి సమస్యను గురించి చర్చించుకోవటంలోకి దిగారని తెల్సుకుంటే చాలు!"

కాఫీ గ్లాసులు ఖాళీ అయ్యేసరికి ఓ పరిష్కార మార్గం దొరికింది. ఇద్దరూ కల్సి హెడ్ గుమాస్తాగార్కి ముందు 'ఓరల్'గా రిపోర్టిద్దామని– ఆ తర్వాత ఆయనేంచేయమంటే అది చేద్దామని నిశ్చయించుకున్నారు.

తేటపడిన ముఖాలతో బయటకు వస్తున్న వీళ్లకి హెడ్‌గుమాస్తా 'వెంకట్రావు' గారి దర్శనం కేంటీన్ గడపలోనే అయింది. ఇద్దరూ కళ్లతోనే 'కన్సల్ట్' చేసుకొని ఆయన్ని గౌరవంగా లోపలికి ఆహ్వానించి మళ్లీ కాఫీ తెప్పించారు. వెంకట్రావు కాఫీ త్రాగాక 'ఏమిటి విశేషాల'ని అడక్కముందే అసలుసంగతి ఏక కంఠంతో ఏకరవుపెట్టారు.

అంతవరకు సీరియస్‌గా ఆలోచనల్లో







పడివున్న వెంకట్రావు వాళ్ల రిపోర్టు విన్నాక నవ్వకుండ ఉండలేకపోయాడు. "రోలెళ్ళి మద్దెలతో మొర పెట్టుకున్నట్టుంది!... నాకూ వాడు కొరకరాని కొయ్యయిపోయాడు..." అని జరిగింది చెప్పాడు.

"అదేమిటిసార్! ప్యూను వెధవకి అంత టెక్కేమిటి? అటు మేం పురమాయించిన ఆఫీసు పని మానేస్తే మానేసాడులెండి. కనీసం అమూల్యమైన మీ కాలం వృధా కాకుండా మీక్కాఫీ తెచ్చిపెట్టడంలో వాడి సొమ్మేంపోయింది?"అని కాంతరావు అన్నాడు కొంచెం 'కాకా' ధోరణిలో.

"ఈ వేళ ఇంతటితో సరిపెట్టాడు. రేపు మీరాఫీసు పని చెప్పినా చేయననగలడు సార్! మరి వీడెందు కిక్కడున్నది!"అని కేశవరావు తన పోర్షను వల్లెవేసాడు.

అయితే, లోక వ్యవహారం వీళ్ళకన్న బాగా జీర్ణించుకున్న వెంకట్రావు తొణక్కుండానే "ఏమనుకోనంటే మిమ్మల్నోమాట అడగాలనుకుంటున్నా" నన్నాడు

"అదేమిటి సార్! మీరడగటమూ! మేమేదో అనుకోవటమూ?" అన్నాడు కాంతారావు మరింత వినయంగా.

"అడగండి. ఏమడిగినా చెప్తాము." అన్నాడు కేశవరావు ఆజ్ఞాను వర్తిలా.

"మీరు వాడి దగ్గరేమయినా డబ్బు తీసుకున్నారా?"

ఇద్దరూ ఉలిక్కిపడి ముఖాముఖాలు చూసుకున్నారు.

"నేను అత్యవసరంగా రెండొందలు తీసుకున్నానండీ!" అన్నాడు కాంతారావు సిగ్గుతో ముడుచుకుపోతూ.




నీకు తోడుగా నేనూ ఉన్నాలే. మరేం బాధపడక''న్నట్లు — ''నాకూ అవసరం వచ్చి మూడువందలు పుచ్చుకున్నాను సార్!'' అన్నాడు కేశవరావు.

# చ ల ప తి

''ఆశ్చర్యంగా ఉంది! మీరెలా ఊహించారుసార్!'' కాంతారావు 'కాకా' పారం వదల్లేదు.

వెంకట్రావు నవ్వులో విషాదం తొంగి చూసింది. '' ... నేనూ తీసుకున్నానయ్యా వాడిదగ్గర ఐదువందలు. అందుకనేగా గట్టిగా వాడిని నిలదీయ లేకపోయింది !''

''మరయితే, వాడిని దారిలోకి తెచ్చేదెలా ? అని వాళ్లిద్దరూ ఏక కంఠంతో అడిగారు.

ఓ క్షణం ఆలోచించాడు వెంకట్రావు. ''వాడికి మనం అప్పున్నంతకాలం మన చెప్పు చేతల్లో వాడుండడు. వాడిని నిలదీసి అడగటానికి మనకీ జంకుగానే ఉంటుంది. ఏ క్షణంలోనయినా వాడు డబ్బు గురించి నలుగురి ముందూ ఎత్తాడంటే మన పరువు పోతుంది. మనం ఎలాగోలా తీర్చేస్తే అప్పుడు ఏంచేసినా ఫలితం ఉంటుంది !''

నిజమేనన్నారు వాళ్లిద్దరూ.

''అయితే, ఎప్పట్లోగా మీరు తెచ్చివ్వగలరు ?''

''ఓ వారంలో ఏదో ఒకటి అమ్మయినా సరే, డబ్బు తెచ్చి వాడి ముఖాన పడేస్తాను సార్ !'' అన్నాడు కాంతారావు పౌరుషంగా.


''నేనూ అంతేసార్ ! అప్పటిక్కాని నాకు నిద్రపట్టదు.'' అన్నాడు కేశవరావు వంత పాడుతూ.

'అయితే మంచిదే ! మీరు ఇచ్చిన వెంటనే చెప్పండి. ఈలోగా నా ప్రయత్నం నేనూ చేస్తాను'' అన్నాడు వెంకట్రావు.

* * *

వారం పూర్తి కాలేదు—

కాంతారావు వెండి కంచం అమ్మేసి రెండు వందలు తెచ్చి వాటికి చేతిలో ఉన్న పాతిక వడ్డీగా కలిపి మొత్తం చలపతి ముఖాన కొట్టాడు!



కేశవరావు కొంత సొమ్ము మరో చోట వడ్డీకి అప్పుతీసుకొని — మరికొన్ని చేబదుళ్ళు చేసి అసలీఫాయిదాలు మొత్తం మూడు వందల ముప్ఫయి రూపాయలు తెచ్చి చలపతి ఒళ్ళో పడేసి — ఇంకెప్పుడయినా వాడి దగ్గర అప్పు తీసుకుంటే ఒట్టనికూడా చెప్పాడు!

ఇక మంగళసూత్రం మినహాగా భార్య నగలన్నీ మార్వాడీ కొట్లో తాకట్టుపెట్టి ఇవ్వాల్సిన ఐదువందల నలభై రూపాయిలు చలపతి చేతుల్లో పెట్టి — 'డబ్బు మరోసారి బాగా లెక్కచూసుకో చలపతీ' అని సన్న సన్నగా చివాట్లు పెట్టాడు వెంకట్రామయ్య.

'అవకాశం వస్తే చలపతి చవడా లెక్కతీయటమే తరువాయి' అనుకున్నారు - ముగ్గురూ. ఇక తమఆజ్ఞ పాటించక ఎక్కడికిపోతాడులే— అని సమాధాన పడ్డారు.

ఆఫీసన్నాక వ్యూహంతో పనిలేనిదెవరికి? వాళ్లకు మరునాడే ఆ సందర్భాలు రానే వచ్చాయి

కాంతారావు ఫైలిచ్చి 'సి' సెక్షనులో ఇచ్చి రమ్మన్నప్పుడు — చలపతి వచ్చినట్లు ఇచ్చి వస్తాడనుకున్నాడు. కాని, చలపతి జవాబు 'డిటో'—కాంతారావుకి చిర్రెత్తుకు వచ్చింది!

ఈమాటు జీపు దాకా కేష్ బాక్స్ తెచ్చి పెట్టమని కొంచెం అథార్టీగానే చెప్పాడు కేశవరావు. వినిపించుకోనట్లే పోయాడు చలపతి — జవాబివ్వటం కూడా దండుగన్నంత 'కేర్లెస్'గా — కేశవరావుకి పీక మునగ కోపం ముంచుకొచ్చింది!

ఆపీసుకు వస్తూనే కాఫీ తీసుకురమ్మన్నాడు వెంకట్రావు — తెస్తాన్లెండి అని పోయాడేకాని చలపతి మళ్లీ పత్తాలేదు గంటపోయాక మళ్ళీ కనిపించినప్పు డడిగితే— తనకిదే పనేనంటున్నట్లు మాట్లాడాడు—ఒళ్లు మండిపోయింది వెంకట్రావుకి.

అదే సమయానికి తక్కిన 'బాధితులు' కూడా వచ్చి పడ్డారు - అప్పు తీర్చినా చలపతి ప్రవర్తనలో మార్పేం కనిపించలేదని— వాడి 'ఇన్‌సబార్డినేషన్' తామిక భరించలేమని గోలపెట్టారు.

అంతకుముందే స్వానుభవమయిందేమో — వాళ్ళని విడివిడిగా ఘాటుగా రిపోర్టులు వ్రాసి పట్టుకురమ్మన్నాడు వెంకట్రావు. వాళ్లవి తెచ్చాక వాటిలోని సంగతులు జోడించి తనొకటి మరీ ఘాటుగా వ్రాసి ఇవన్నీ కట్టకట్టి

(42 వ పేజీ చూడండి)

బొమ్మరిల్లు సంస్థనుండి వెలువడుతున్న

# విజయ

(విన్నూత్న సాంఘిక కథల మాస పత్రిక)

## ప్రారంభ సంచిక కథల పోటీ

## 10,000 రూపాయలు బహుమతులు

బొమ్మరిల్లు సంస్థనుండి వెలువడుతున్న "విజయ" ప్రారంభ సంచిక కొరకు కథల పోటీ నిర్వహింపబడుతున్నదని తెలియచేయటానికి సంతోషిస్తున్నాము రచయితలు, రచయిత్రులు, ఈ అవకాశాన్ని వినియోగించుకుని పాఠకులకు మంచి కథలను అందివ్వాలనే మా ప్రయత్నానికి సహకరిస్తారని ఆశిస్తాము.

పోటీకి వచ్చిన మొత్తం కథలనుండి 100 కథలను సాధారణ ప్రచురణకు స్వీకరిస్తాము. ప్రచురణకు అంగీకరించిన ప్రతి కథకూ 100రూ. చొప్పున మొత్తం 10,000 రూపాయలు పారితోషికంగా యివ్వగలం. అంతేగాక, ఎన్నిక కాబడ్డ వంద కథల్లోనూ మాకు ఉత్తమమైనవి అనిపించిన పది కథలకు ప్రత్యేక బహుమతులు వుంటాయి. ప్రత్యేక బహుమతి పొందిన కథల ప్రచురణ 'విజయ' ప్రారంభ సంచికలో ప్రారంభమవుతుంది.

*పోటీలోపాల్గొనే రచయిత(త్రు)లు పాటించవలసిన నిబంధనలు;*

1. రచన అరరావు సైజులో 10 పేజీలకు మించరాదు.
2. కాగితానికి ఒకవేపున మాత్రమే సిరాతో వ్రాయాలి.
3. అనువాదాలు, అనుసరణలు పంపరాదు.
4. పోటీకి పంపిన కథలను ఏ సందర్భంలోనూ త్రిప్పిపంపడం జరగదు.
5. రచన పంపేటప్పుడు కవరుమీద "విజయ ప్రారభం సంచిక కథల పోటీకి" అని స్పష్టంగా వ్రాయాలి.
6. రచనలు *"ఎడిటర్, విజయ, 80 ధనలక్ష్మి కాలనీ; మద్రాసు-600026"* అడ్రెసుకు పంపాలి.
7. పోటీకి సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.
8. సంపాదకునిదే తుది నిర్ణయము.

*జీవితంలో మలుపు తీసుకొచ్చే 'ప్రేమ' లాంటి సంఘటనల మీద అల్లిన కథలను ఆహ్వానిస్తున్నాం.*

**రచనలు మాకు చేరాల్సిన ఆఖరు తేదీ సెప్టెంబరు 10,1975**

70 సం॥గా దేశ ఖ్యాతిగాంచిన

నారసింహలేహ్యము

సొలావిస్రస్థి, నపేదావి స్రస్తి పతితము, కంకుమపువ్వు, మొ. అనేక వస్తు సము దాయము అన్ని విధములైన బలహీనత లను పోగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమైనది 1 డబ్బా ఖరీదు రు 6.75 పోస్టేజి అదనము.


పి. కె. ఏ. అండ్ కో.,

పెదిదేపి, ప్రకాశం జిల్లా.

పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము.
ఏజన్సీలు యివ్వబడును.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
— శస్త్రచికిత్స
అవసరములేదు!

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి




"మేల్ మాయిల్ మందు"

నల్లరంగు, యెర్ర రంగు, పొడలు, దద్దులు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వినుగు పుట్టించు రణములు మొదలగు

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

— వివరములకు —

సిద్ద డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్‌మాయిల్, (P.O.) N.A. Dt.




## రాలిన ముత్యాలు

శ్రీ సోమసుందర్

సంనిధానమా కవితా భావమూ
అనుకూల దాంపత్యంలా పొసగాలి
ఆనందయోగంలా భాసించాలి
అమృత స్రోతస్వినిలా ప్రసరించాలి

## చలపతి

(11 వ పేజీ తరువాయి)

కాని ఆవేళ మధ్యాహ్నం 'మేనేజరు'కి రిపోర్టు చేయటానికి వెళ్ళాడు. ఛండశాసనుడని పేరున్న మేనేజరు చేతిలో ఇక చలపతి పని 'ఆఖరు' అనుకుంటూ వెళ్ళాడు.

విషయమంతా విని ఓ చిరునవ్వు నవ్వేశాడు మేనేజరు. "చూడండి రావుగారూ! మీరు చిన్న విషయాన్ని మరీ సీరియస్‌గా తీసుకుంటున్నట్టున్నారు!"

వెంకట్రావు ఆశ్చర్యనుంచి తేరుకుంటూ అన్నాడు. "లేదండీ! చాలా రోజులు అబ్జర్వ్ చేసాక ఫలితం లేకపోబట్టే ఇలాంటి రిపోర్టు వ్రాయవలసి వచ్చింది.........ఒక్కరికి కాదు— ముగ్గురికిలా జరిగింది...మరి"

మేనేజరు ఎప్పుడూ అంత ప్రశాంతంగా కనిపించలేదు. "పోన్లెండి ఈసారికి వాడిని వదిలెయ్యండి. మరోసారి ఇలా జరిగితే నే చెప్తాలెండి.. వీళ్ళతో కొంచెం చూసి చూడనట్టూరుకుంటూ సర్దుకుపోవాలి కాని... కాగితాల దాకా వస్తే మనకే నష్టం!..."

ఎటువంటి నష్టమో – మేనేజరు వెంకట్రావుకి చెప్పలేదు కాని, ఆఫీసులో ఎవర్నీ సమర్థించని మేనేజరు ఆ పూట చలపతి నెందుకు అంత చక్కగా వెనకేసుకు వచ్చాడో అర్థమయిపోయింది!

వాళ్ళెవ్వరూ పైకి చెప్పకపోయినా తాము ముగ్గురూ ముప్పతిప్పలు పడి తీర్చిన బాకీ డబ్బంతా 'మేనేజరు'కి చలపతి అప్పిచ్చాడని ఊహించటానికి వెంకట్రావుకి ఏ మాత్రం కష్టమనిపించలేదు!